## క్లుప్తంగా

### డైరీ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న రేంజ్ అధికారి, సిబ్బంది

జన్నారం: జన్నారం జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ డైరీని ఇందన్‌పల్లి రేంజ్ కార్యాలయంలో రేంజ్ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది అసోసియేషన్ సమస్యలతోపాటు వన్యప్రాణుల అటవీ సంరక్షణపై దృష్టి సారించాలన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ముజీబుద్దీన్, సెక్షన్ అధికారులు హన్మంతరావు, రవి, బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆలయంలో లక్ష్మీదేవి పూజలు



పూజల్లో పాల్గొన్న మహిళలు

భీమారం: ధనుర్మాసం సందర్భంగా మండల కేంద్రంలోని కోదండరామాలయంలో అర్చకుడు ప్రవీణాచార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. పూజలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

### రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

కోటపల్లి: మనువాదుల కుట్రల నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. మండలంలోని బోరంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహుజన జ్ఞానజాతరను శుక్రవారం సీపీఎం నాయకులు సందర్శించారు. మహనీయుల ఫొటోలు, భీమ్‌కోరేగావ్ స్తూపం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో ప్రజలందరూ అభివృద్ధి వైపు ఆలోచించాలన్నారు. మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. నాయకులు చందు, రాములు, చంద్రన్న, మల్లేశ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంగ్లభాషతో ఉపాధి అవకాశాలు

జన్నారం: నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాషపై పట్టుసాధిస్తే అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలంగాణ లాగ్వేంజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ బదావత్ ప్రకాశ్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆంగ్లభాష ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రకాశ్‌నాయక్ మాట్లాడుతూ ప్రపంచంలో ఆంగ్లభాషకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు. విద్యార్థులు ఆంగ్లంపై మక్కువ పెంచుకోవడానికి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో గెస్ట్ హెడ్ మాస్టర్ గొల్ల రామన్న, సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఆంగ్లభాష నైపుణ్య పోటీలు

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్టా ఆధ్వర్యంలో ఆంగ్లభాష నైపుణ్యంపై శుక్రవారం మండలస్థాయి పోటీలు నిర్వహించారు. ఉపన్యాస, ఒలంపియాడ్ తదితర పోటీల్లో జశ్విత్, స్రవంతి, గెలుపొందారు. హెచ్ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే పర్యటన

చెన్నూర్: చెన్నూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటలకు జైపూర్ మండలం ఇందారం (దొరగారిపల్లెలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన, 10 గంటలకు ముదికుంటలో, 10:30 గంటలకు భీమారం మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11 గంటలకు చెన్నూర్ మండలం బావురావుపేట రూ.1.04 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 11:30 గంటలకు చెన్నూర్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ, మధ్యాహ్నం 12 గంటలకు కోటపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సీఎస్ఆర్ నిధులతో రోడ్లు, డ్రెయినేజీ పనులు ప్రారంభించనున్నారు. ఇటీవల మృతిచెందిన గొడిసెల బుచ్చమ్మ కుటుంబ సభ్యులను 2:30 గంటలకు పరామర్శించనున్నారు. 3 గంటలకు చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయనున్నారు. ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

### సన్మానం

నెన్నెల: నూతనంగా ఎన్నికైన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌ను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేయాలని రాజేష్‌కు సూచించారు. నాయకులు మల్లేశ్, హరీశ్‌గౌడ్, మల్లాగౌడ్, మహేశ్‌రెడ్డి, బానేశ్, శంకరయ్య పాల్గొన్నారు.



పాక్కూరు జెడ్పీ సెకండరీ పాఠశాలలో..



మంచిర్యాలక్రైం: నివాళులర్పిస్తున్న నాయకులు



మందమర్రిరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



లక్సెట్టిపేట: పూలమాలలు వేస్తూ..



ముల్కల్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో..

## సావిత్రిబాయి పూలేకు నివాళి

దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో ఆమె జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు ఆమెకు నివాళులర్పించారు. బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నెన్నెల హైస్కూల్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్.. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఆమె సేవలు దేశానికి ఆదర్శమని కొనియాడారు. అనంతరం పలుచోట్ల మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. మందమర్రి ఏరియా కాసిపేట గని, శ్రీరాంపూర్‌లోని పలు గనులపై జరిగిన వేడుకల్లో నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



చెన్నూర్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నెన్నెలలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వినోద్



కన్నెపల్లిలో..



బెల్లంపల్లి: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వినోద్



రామకృష్ణాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



కోటపల్లి మండలం పార్‌పల్లి పాఠశాలలో..



భీమారంలో..



జైపూర్ మండలం టేకుమట్ల పాఠశాలలో..




దండేపల్లి: నివాళులర్పిస్తూ..



బెల్లంపల్లి: మహిళా అధ్యాపకులను సన్మానిస్తూ..



జన్నారం మండలం కిష్టాపూర్ పాఠశాలలో..



మంచిర్యాల గర్ల్స్ హైస్కూల్‌లో..



తాండూర్: సన్మానిస్తున్న ఎంఈవో, టీచర్లు



శ్రీరాంపూర్: సన్మానిస్తున్న ట్రస్మా నాయకులు



పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు



కాసిపేట: నాయికపుగూడలో సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద..

## రోడ్ల నిర్మాణంతో గ్రామాల అభివృద్ధి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

నెన్నెల: రోడ్ల నిర్మాణంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మండల కేంద్రంలోని ×టీ×రోడ్డు నుంచి కుశ్నపల్లి వరకు రూ.3.53 కోట్లతో రీ బీటింగ్ రోడ్డు, తహసీల్దార్ కార్యాలయం నుంచి కొత్తగూడం వరకు రూ.కోటి, దుబ్బగూడం నుంచి మన్నెగూడం వరకు రూ.2.25 కోట్ల నిధులతో చేపట్టే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ నాయకులు మల్లేశ్, హరీశ్‌గౌడ్, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తారాచంద్, శంకరయ్య, మల్లాగౌడ్, మహేశ్‌రెడ్డి, బానేశ్, గజేందర్‌సింగ్, పోచిరెడ్డి, తిరుపతిరెడ్డి, సంధ్య, మల్లిక పాల్గొన్నారు.



నెన్నెలలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

## సంక్షిప్త వార్తలు

### మున్సిపల్ మేనేజర్‌గా బాధ్యతలు



మజార్

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపల్ రెగ్యులర్ మేనేజర్‌గా మహ్మద్ మజార్ నియామకం అయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ నుంచి ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన మజార్‌ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

### రోడ్డు భద్రతపై అవగాహన

మంచిర్యాలరూరల్(హాజీపూర్): రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ముల్కల్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐలు రంజిత్‌రెడ్డి, కిశోర్‌చంద్రారెడ్డి, ఏఎంవీఐ సూర్యతేజ మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. తల్లిదండ్రులు మైనలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. అనంతరం ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎం గణపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్రూం ఇళ్ల అర్హుల జాబితా

మందమర్రిరూరల్: డబుల్ బెడ్రూం ఇళ్ల అర్హుల జాబితాను స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నోటీస్ బోర్డుపై అంటించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సతీశ్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఏవైన అభ్యంతరాలుంటే మూడు రోజుల్లో సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు.

### ఇందిరమ్మ సర్వేను వేగవంతం చేయాలి

లక్సెట్టిపేట: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని హౌజింగ్ పీడీ బన్సిలాల్ పేర్కొన్నారు. బలరావుపేటలో నిర్వహిస్తున్న సర్వేను శుక్రవారం పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

### 'ఆదినారాయణపై దాడితో సంబంధం లేదు'

బెల్లంపల్లి: ఆరిజిన్ డెయిరీ సీఈవో కందిమళ్ల ఆదినారాయణపై జరిగిన దాడితో తనకెలాంటి సంబంధం లేదని యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సన్నీబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిపక్ష నాయకులు కొందరు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వినోద్‌లు దాడి చేయించినట్లు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

### భీమన్న ఆలయ వార్షికోత్సవం

తాండూర్: మండలంలోని నర్సాపూర్‌లో భీమన్న ఆలయం వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టేకం వంశస్తుల ఆలయంలో కొలాం గిరిజనులు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. తహసీల్దార్ ఇమ్రాన్ పఠాన్, సీఐ కుమారస్వామి, ఎంపీడీవో శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షుడు మహేందర్‌రావు, మాజీ జెడ్పీటీసీ సాలిగామ బానయ్య తదితరులు హాజరై గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. మాదారం ఎస్సై సౌజన్య, మోకుదెబ్బ రాష్ట్ర నాయకుడు శంకర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట శ్రీనివాస్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు మడావి జలపతిపటేల్, మాజీ ఉపసర్పంచ్ పరపతిరావు, కమిటీ సభ్యులు, గిరిజనులు పాల్గొన్నారు.

### నేడు సోషల్ టాలెంట్ పరీక్ష

మంచిర్యాలఅర్బన్: స్థానిక బాలికల పాఠశాలలో ఈనెల 4న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సహకారంతో సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు సోషల్ స్టడీస్ టెస్ట్ నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు నరేందర్‌రావు, మహేశ్ తెలిపారు. అన్ని యాజమాన్యాల్లో చదివే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే టెస్ట్‌లో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 21 హైదరాబాద్ నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనవచ్చని వివరించారు.

### హమాలీల రేట్లు పెంచాలి

శ్రీరాంపూర్: ప్రభుత్వం సివిల్ సప్లయిలో పనిచేసే హమాలీల కూలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా హమాలీలు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నస్పూర్‌లోని సివిల్ సప్లయ్ గోదాముల వద్ద నిరసన తెలిపారు.

లక్సెట్టిపేట: స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ గోదాం హమాలీలు సమ్మె కొనసాగుతోంది. మేకల దాసు, దేవవరం, రమణారెడ్డి, రవికిరణ్, సత్తన్న, రాజన్న, భానుచందర్, లచ్చన్న, బానయ్య పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన డీపీవో, ఎంపీవోలు



పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డీపీవో, ఎంపీవోలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్‌ను ఆయన కార్యాలయంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎంపీవోలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చలికాలం నుంచి రక్షణ పొందేలా విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్న దుప్పట్లను కలెక్టర్‌కు అందజేశారు. ఎంపీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతిబాపు, ప్రధాన కార్యదర్శి అజ్మత్‌అలీ, కోశాధికారి సఫ్దర్‌అలీ, ఎంపీవోలు అనిల్‌కుమార్, సత్యనారాయణ, శ్రీనివాస్, ప్రసాద్, అక్తర్ మొహినొద్దీన్, శ్రీనివాసరెడ్డి, ఉమర్‌షరీఫ్, జలంధర్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న సీఐ, ఎస్సై

జైపూర్: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్ పేర్కొన్నారు. మండలంలోని రామారావుపేటలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం జైపూర్ ఎస్సై శ్రీధర్‌తో కలిసి ప్రారంభించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన స్థానికులను అభినందించారు.

■ బొగ్గుబాయి వార్తలు

## సింగరేణిలో అధికారుల బదిలీ

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి పరిధిలోని వివిధ ఏరియాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఎనిమిది మంది అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొత్తగూడెం జీవీఆర్ ఓసీ అడిషనల్ మేనేజర్ గౌతం రాజేష్‌రెడ్డిని బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీకి బదిలీ చేశారు.

### జేఈఓలకు పోస్టింగ్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థలో ఎక్స్‌టర్నల్ నోటిఫికేషన్ ద్వారా ఇటీవల ఆరుగురు జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ల(జేఈఓ)లను నియమించారు. గ్రేడ్-1 ఉద్యోగులైన వీరికి వివిధ ఏరియాల్లో పోస్టింగ్ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో నేరెళ్ల మహేష్‌గౌడ్‌ను శ్రీరాంపూర్ ఏరియాకు, భూక్యా రజనీకాంత్‌ను బెల్లంపల్లికి, ఆసిఫ్ మహ్మద్‌ను మందమర్రి ఏరియా జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్‌గా కేటాయించారు.

### బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో ఇంజినీర్‌గా పనిచేసే ఆర్జీ-2 ఏరియాకు బదిలీపై వెళ్తున్న శ్యాంసుందర్‌ను శుక్రవారం ఐఎన్టీయూసీ నాయకులు సన్మానించారు. గని పై జరిగిన కార్యక్రమంలో యూనియన్ ఫిట్ కమిటీ నాయకులు శ్యాంసుందర్‌ను శాలువతో సన్మానించి ఆయన గనిలో చేసిన సేవలను కొనియాడారు. ఐఎన్టీయూసీ రీజినల్ జనరల్ సెక్రెటరీ జీవన్ జోయల్, కేంద్ర కార్యదర్శులు జగన్, కాల్వ శ్రీనివాస్, తోకల వెంకటస్వామి, మారుతి, ఫిట్ కమిటీ నాయకులు కందుల శంకరయ్య, పోశం, ప్రతాప్, లక్ష్మణ్, వినోద్ పాల్గొన్నారు.

### ఆర్కే 7 గనిలో ప్రమోషన్లు అందజేత

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే7 గనిలో సర్వీస్ లింక్ ప్రమోషన్లు అందించారు. శుక్రవారం గనిపై జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి 33 మంది ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ పత్రాలను అందజేశారు. గని రక్షణాధికారి సంతోశ్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, నాయకులు రమేశ్, ప్రవీణ్, జగదీశ్‌రావు, రవీందర్, రవితేజ, సంక్షేమాధికారి శంతన్, ఫిట్ సెక్రెటరీ మారేపల్లి సారయ్య పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

మందమర్రిరూరల్: సింగరేణి రిటైర్మెంట్ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాసాల శంకర్, ముఖ్య సలహాదారులుగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, గౌరవ అధ్యక్షుడిగా ఊదరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా నెల్లి వీరయ్య, కోశాధికారిగా ఆసం కొమురయ్య, ఉపాధ్యక్షులుగా జక్కుల రాజయ్య, రాజేశం, కార్యదర్శులుగా పోలు సంపత్, ఈర్ల సర్జన్, సంయుక్త కార్యదర్శులుగా ప్రసాద్, గడ్డం స్వామి, ముఖ్య ప్రచార కార్యదర్శిగా నాయిని శంకర్, ప్రచార కార్యదర్శిగా దాసరి ఎల్లారం ఎన్నికయ్యారు.

### దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో పలు వృత్తివిద్యా కోర్సుల కోసం అందించే ఉచిత శిక్షణకు మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. మూడునెలల పాటు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగుల భార్య వారి పిల్లలు, సింగరేణి భూనిర్వాసితులు, పరిసర ప్రాంత మహిళలు ఈనెల 9లోగా జీఎం ఆఫీస్ ఆవరణలోని పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

### రేపు బీఎంఎస్ అనుబంధ సంఘాల సమావేశం

మంచిర్యాలక్రైం: ఈనెల 5న జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్‌లోని బీఎంఎస్ జిలా కార్యాలయంలో బీఎంఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి మద్దూరి రాజుయాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీఎంఎస్ సంఘం కార్యదర్శి రామ్మోహన్, తెలంగాణ స్టేట్ కన్‌స్ట్రక్షన్ మజ్దూర్ సంఘం నాయకులు ప్రభారి శంకర్, రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు.

### శబరికి బయల్దేరిన స్వాములు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ కాలనీకి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు శబరికి బయల్దేరారు. భక్తంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం స్వాములంతా ఇరుముడి ధరించారు. అక్కడి నుంచి శోభాయాత్ర అనంతరం వాహనాల్లో పయనమయ్యారు. గురుస్వామి నరహరిశర్మ, అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ ఏరియా అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మధు, కోశాధికారి సదానందం పాల్గొన్నారు.

### ఇందన్‌పల్లి రేంజ్‌లో స్టడీ టూర్

జన్నారం: జన్నారం అటవీ డివిజన్ ఇందన్‌పల్లి అటవీ రేంజ్‌లో శుక్రవారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ విద్యార్థులకు స్టడీ టూర్ నిర్వహించారు. గణిశెట్టి కుంట, బేస్ క్యాంపు, మైసమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ విద్యార్థులకు అడవులపై అవగాహన కల్పించారు. సెక్షన్ అధికారి రవి, బీట్ అధికారులు ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మంచిర్యాల :
9010299065, 9951602823
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
తిరుపతి, ACO - 7997958206
మంచిర్యాల : సల్మాన్‌ఖాన్ - 7995855506
బెల్లంపల్లి : సంపత్ - 7036227114
చెన్నూర్ : సంపత్‌కుమార్ - 9949708989
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899